www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 2 సంచిక -332 ఆదివారం16 ఫిబ్రవరి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## కోడ్ లేని జిల్లాల్లో ఇందిరమ్మ ఇళ్లు

ప్రభుత్వ భూముల సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టండి

శాటిలైట్ టౌన్ షిప్‌నిర్మాణాలకు హౌసింగ్ శాఖ ప్రాధాన్యం ఇవ్వాలి

ఎల్ఐజి, ఎంఐజి, ఇండ్ల నిర్మాణంతో ప్రజల సొంతింటి కల సాకారం

డిజిటల్ భూ సర్వేకు అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

ప్రభుత్వ కార్యాలయాల భవనాలపై సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకోవాలి

హౌసింగ్, రెవెన్యూ, సమాచారశాఖల బడ్జెట్ ప్రతిపాదనలపై జరిగిన సమావేశంలో డిప్యూటి సీఎం భట్టి పాల్గొన్న మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి

# రాహుల్ అజెండా అమలు నా బాధ్యత..

బడ్జెట్ సమావేశాల్లో కులగణన, వర్గీకరణకు చట్టబద్ధత

## రాహుల్‌గాంధీతో భేటీ అనంతరం సిఎం రేవంత్‌రెడ్డి

- మంత్రివర్గ విస్తరణ, టిపిసిసి కూర్పుప్రస్తావనకు రాలేదు
- ఫిరాయింపులపైసుప్రీంకోర్టు ఆదేశాల మేరకునడుచుకుంటాం
- ఇప్పటివరకు దేశంలోమరే రాష్ట్రం కులగణన చేపట్టలేదు
- కులగణన అమలుకు కమిటీ లేదా కమిషన్‌ఏర్పాటు చేస్తాం
- దాని నివేదికకు యథాతథంగాచట్టరూపం కల్పిస్తాం
- ఢిల్లీలోమీడియాతో సిఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్



హైదరాబాద్ ఫిబ్రవరి 15ప్రజావినికిడి:

బడ్జెట్ స మావేశాలలో బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ ఉప కులాల వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామనిముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఢిల్లీలో శనివారం 10జన్‌పథ్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సిఎం రేవంత్ రెడ్డి గంటపాటు భేటీ అయ్యారు. అనంత రం ఆయన అక్కడ మీడియాతో చిట్‌చాట్ చేసారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రె డ్డి మాట్లాడుతూ , బడ్జెట్ సమావేశాల్లో ఎ స్సీ వర్గీకరణ బిల్లు తెస్తామన్నారు. ఎస్సీ ఉ పకులాల వర్గీకరణపై కమిషన్ అధ్యయ నం చేస్తోందని సిఎం తెలిపారు. కులగణ న, ఎస్సీ వర్గీకరణలో రాజకీయ జోక్యం లే దన్నారు.




## నరేంద్ర మోదీని నేను వ్యక్తిగతంగా తిట్టలేదు

నరేంద్ర మోదీ కులంపై వ్యాఖ్యల దుమారం... రేవంత్ రెడ్డి వివరణ

మోదీ పుట్టుకతో బీసీ కాదని మాత్రమే చెప్పినట్లు వెల్లడి

బీసీలపై చిత్తశుద్ధి ఉంటే జనగణనలోనే కులగణన చేయాలన్న ముఖ్యమంత్రి

## తలసేమియా బాధితులకోసం ఎన్టీఆర్ ట్రస్ట్ మ్యూజికల్ నైట్



బెజవాడలో మ్యూజికల్ నైట్...

ఒకే టేబుల్ వద్ద చంద్రబాబు, పవన్ కల్యాణ్, బాలకృష్ణ

తలసేమియా బాధితులకోసం నిధుల సేకరణ

తమన్ సంగీత సారథ్యంలో కార్యక్రమం

హాజరైన కూటమి ప్రభుత్వ పెద్దలు

విజయవాడ ఫిబ్రవరి 15ప్రజావినికిడి:

తలసేమియా బాధిత చిన్నారులను ఆదుకునేందుకు నిధుల సేకరణ కోసం ఎన్టీఆర్ ట్రస్ట్ విజయవాడలో యుఫోరియా మ్యూజికల్ నైట్ పేరిట కార్యక్రమం ఏర్పాటు చేసింది. టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీత సారథ్యంలో ఈ మ్యూజికల్ నైట్ జరిగింది. బెజవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన యుఫోరియా మ్యూజికల్ నైట్ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు,మిగతాది 2లో...

## మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారు

రహదారుల అభివృద్ధి కేంద్రం వేల కోట్లు

విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



నల్లగొండ,ఫిబ్రవరి 15ప్రజావినికిడి: తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు రాష్ట్రం మిగులు బడ్జెట్‌గా ఉందని, ఆ తరువాత అప్పులకుప్పలుగా మార్చారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు.మిగతాది 2లో...



## ఇదిగో సిరా చుక్క!

: ప్రజాస్వామ్యంపై జైశంకర్ కీలక వ్యాఖ్యలు

ప్రజాస్వామ్య భారత్‌లో అద్భుతంగా జీవిస్తున్నామన్న జైశంకర్

ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్న వ్యాఖ్యలతో ఏకీభవించనన్న కేంద్రమంత్రి

కొన్ని ప్రాంతాల్లో సవాళ్లు ఎదురవుతున్నాయని అంగీకరిస్తానన్న కేంద్రమంత్రి

ఫిబ్రవరి 15ప్రజావినికిడి:


భారత్ ప్రజాస్వామ్య దేశమని, ఇక్కడ తాము అద్భుతంగా జీవిస్తున్నామని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ అన్నారు. ఓటింగ్‌లో పాల్గొని ప్రభుత్వాలను ఎన్నుకుంటున్నామని చెప్పారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో తాను ఓటు హక్కును వినియోగించుకున్నానంటూ తన వేలికి ఉన్న సిరా చుక్కను చూపించారు.మిగతాది 2లో...

## అప్పులపాలైన అన్నదాతలపై ఎందుకు ఇంత కక్ష?

నిన్న గేట్లునేడు స్టార్టర్లు.. రేపు పుస్తెలతాళ్లా?

ఎక్స్‌వేదికగా ప్రభుత్వాన్ని నిలదీసినబిఆర్ఎస్ అగ్రనేత కెటిఆర్

హైదరాబాద్‌ఫిబ్రవరి 15ప్రజావినికిడి: : రాష్ట్రంలో అ ప్పులపాలైన అన్నదాతలపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పూనుకుంటోందని మా జీ మంత్రి, ఎమ్మెల్యే కె.టి.రామారావు ఆరోపించారు. రైతుల పట్ల అధికారులు వ్యవహరిస్తున్న తీరుతెన్నులపై శనివారం ఆయన ఎక్స్‌లో స్పం దించారు. నిన్న గేటు, నేడు స్టార్టర్లు, రేపు పెస్తెలతాళ్లా? రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎం దుకింత కోపం అంటూ ఎక్స్‌లో ప్రభుత్వాన్ని ఆ యన నిలదీశారు. తెలంగాణ ఆడబిడ్డలారా%ొ% ఈ తెలివితక్కువ కాంగ్రెస్ సర్కారుతో జెర పై లం అంటూ హెచ్చరించారు. ప్రభుత్వానికి సా గు నీళ్లిచ్చే సోయి లేదు, మిగతాది 2లో...



## ఏ లెక్కన 42శాతంఇస్తారు

జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలి

బిసి జనాభాపై తప్పుడు లెక్కలు సరికాదు

గ్రామాల వారీగా సర్వే నివేదిక బయటపెట్టాలి

జాగృతి రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత డిమాండ్

ఖమ్మంఫిబ్రవరి 15ప్రజావినికిడి:

బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పిస్తామనడం దారుణమని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బీసీ సంఘాలతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మిగతాది 2లో...



# రాహుల్ అజెండా అమలునా బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

కులగణన అమలుకు కమిటీ లే దా కమిషన్ ఏర్పాటు చేస్తామని, ఆ కమిటీ లేదా కమిషన్ ఇచ్చే నివేదికను చట్టరూపంలోకి తీసుకువస్తామని సిఎం రేవంత్‌రెడ్డి వె ల్లడించారు. ఏకసభ్య కమిషన్ నివేదికను యథాతథంగా అమలు చేస్తామన్నారు. దే శంలో ఏ రాష్ట్రం కులగణన చేయలేదని, తెలంగాణ కులగణన దేశానికే రోడ్‌మ్యాప్ కాబోతుందని సిఎం చెప్పారు. మంత్రివర్గ విస్తరణ, టీపీసీసీ కమిటీ కూర్పు పై తాను రాహుల్ గాంధీతో చర్చిస్తానన్నది కేవలం మీడియా ఉహాగానం తప్పా అసలు ఆ విషయమే తమ మధ్య ప్రస్తావనకు రాలేదని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రధాని మోడీని నేను వ్యక్తిగతంగా తిట్టలేదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రధానిని కించపరిచేలా మాట్లాడలేదన్నారు. వ్యక్తిగతంగా కానీ ప్ర ధాని పదవిని కానీ

తాను కించపరచలేదని సిఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేసారు. కేవలం మోడీ పుట్టుకతోనే బిసి కాదని మాత్రమే అన్నానని, మోడీ పుట్టకతో బీసీ కాదు కాబట్టే బిసిల పట్ల చిత్తశుద్ధి లేదని అన్నానని సిఎం రేవంత్ పేర్కొన్నారు. తన వ్యాఖ్యలను కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు వక్రీకరించారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. మోడీకి చిత్తశుద్ధి ఉంటే జనగణనలో కులగణన చేయాలని సవాల్ విసిరారు.తెలంగాణ లో జరిగన కులగణనపై ప్రతిపక్షాలు కావాలనే రాద్ధాంతం చేస్తున్నాయని సిఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రాజకీయ కోణంలోనే కాదు ప్రజా సంక్షేమం కోణంలోనే కులగణన జరిగిందని ఆయన తెలిపారు. ప్రతిపక్షాలు కావాలనే అబద్దాలను ప్రచారం చేస్తున్నాయని, తమ పాలనలో ఎక్కడా లెక్క తప్పు లేదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కులగణనకు సంబంధించి అసెంబ్లీలో తీర్మానం చేస్తామని, ఆ వెంటనే పార్లమెంట్ కు పంపిస్తామని పేర్కొన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో సుప్రీంకోర్టు పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేల విషయంలో సు ప్రీంకోర్టు ఎలా తీర్పు ఇస్తుందో చూడాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కోర్టు ఉత్తర్వుల ప్రకారం నడుచుకుంటామని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు కన్నా ముందే బిఆర్ఎస్ నేత కెటిఆర్ ఏదే దో మాట్లాడుతున్నారని విమర్శించారు. సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లు ఏ పార్టీలో గెలిచి ఏ పార్టీలో మంత్రులుగా చేరారో చెప్పాలని ప్రశ్నించారు. తనపై అబద్దపు ప్రచారాలు చేస్తూ పైశాచిక ఆనందాలు పొందుతున్నారని సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

నాకు రాహుల్ గాంధీతో ఎలాంటి గ్యాప్ లేదు

'నేను కొందరికి నచ్చవచ్చు, నచ్చకపోవచ్చు. నన్ను కొందరు అంగీకరించక పోవచ్చు, కానీ, నా పని నేను సక్రమంగా చేస్తున్నాను' అనని సిఎం రేవంత్‌రెడ్డి అన్నా రు. తనను ఎవరూ ప్రశ్నించే పరిస్థితిని తెచ్చుకోనన్నా రు. కాంగ్రెస్ తరపున రాష్ట్ర ప్రజలకు హామీలు ఇచ్చింది తాను అని, ఆ హామీలను అమలు చేయకపోతే అడిగేది కూడా తననేని ఆయన తెలిపారు. కేబినేట్ విస్తరణ తన ఒక్కడి నిర్ణయం కాదనీ, తన గురించి ఎవరు ఏమనుకున్నా..? ఎలాంటి విమర్శలు చేసినా తాను పట్టించుకోనని ఆయన పేర్కొన్నారు. పిసిసి కార్యవర్గం, మంత్రివర్గ విస్తరణ తదితర అంశాలపై కొందరు పైశాచిక ఆనందం కోసం అబద్దాలు ప్రచారం చేస్తున్నారని సిఎం రేవంత్ రెడ్డి మండి పడ్డారు. అలాగే రాహుల్ గాంధీతో తనకు ఎలాంటి గ్యాప్ లేదని సిఎం స్పష్టం చేశారు. రాహుల్ గాంధీతో భేటీ, మీడియాతో ఇష్టాగోష్టి ముగిసిన అనంతరం సిఎం హైదరాబాద్ బయలుదేరారు.

రాహుల్ గాంధీతో సిఎం రేవంత్ భేటీ

ఢిల్లీ పర్యటనలో భాగంగా సిఎం రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీతో సమావేశమయ్యారు. దాదాపు 45 నిమిషాల పాటు జరిగిన సమావేశంలో రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలు, పాలనాపరమైన అంశాలను రాహుల్ గాంధీకి రేవంత్ రెడ్డి వివరించారు. కులగణన, ఎస్సీ వర్గీకరణపై రాహుల్ గాంధీతో చర్చలు జరిపారు. రాష్ట్రంలో రెండు బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు రాహుల్‌తో సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఒక బహిరంగ సభకు హాజరుకావాలని కావాలని సిఎం రాహుల్‌ను కోరారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణ గురించి రాహుల్‌గాంధీకి సిఎం రేవంత్ వివరించారు. ఎస్సీ వర్గీకరణ కమిషన్ గడువు పెంచినట్లు రాహుల్‌తో సిఎం తెలిపారు. బడ్జెట్ సమావేశాల్లో చట్టం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు రాహుల్‌తో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయ్యాక

ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్లిన ప్రతిసారి మంత్రివర్గ విస్తరణ అంశం చర్చకు వస్తోంది. అయితే ఈ విషయంలో ఎలాంటి అడుగులు పడటం లేదు. రాహుల్ గాంధీతో సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా భేటీ అయిన సందర్భంలో కూడా తమ మధ్య మంత్రివర్గ విస్తరణపై చర్చ జరగలేదని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించడంతో, బహు శా ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయ్యాక అన్ని సమీకరణాలు బేరీజు వేసుకున్నాకే మంత్రివర్గ విస్తరణకు అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ఏ లెక్కన42శాతంఇస్తారు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన తప్పుడు లెక్కల ప్రకారం చూసినా రాష్ట్రంలో బీసీలు 46 శాతం ఉన్నారని, రీ సర్వే చేయడంతో మరో 1.5 లేదా 2 శాతం బీసీల జనాభా పెరుగుతుందని తెలిపారు. అంటే మొత్తం బీసీల జనాభా దాదాపు 48 శాతం ఉంటుందని అంచనా వేశారు. 48 శాతం బీసీలు ఉంటే ఏ ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్లు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ ఈ మూడు రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే న్యాయపరమైన చిక్కులు వస్తాయని అభిప్రాయపడ్డారు. ఏ ఒక్క అంశంపై అయినా ఎవరైనా కోర్టుకు వెళ్తే మొత్తం బిల్లు చెల్లకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మూడు రంగాలకు సంబంధించి వేర్వేరు బిల్లులను పెట్టాలని డిమాండ్ చేశారు. ముస్లింలు, బీసీలకు కలిపి మొత్తం 56 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రతిపాదించారు. రిజర్వేషన్ల విషయంలో హిందువులు, ముస్లింలకు మధ్య బీజేపీ చిచ్చుపెట్టే



ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. ముస్లింల జనాభా ఎంత ఉంటే అంత రిజర్వేషన్లు కల్పించాలని, ముస్లింల పేరు చెప్పి ఆయా వర్గాల మధ్య పంచాయతీ పెట్టవద్దని సూచించారు.గ్రామాల వారీగా ఏ కులంలో ఎంత జనాభా ఉందో ప్రభుత్వం బయటపెట్టాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఇప్పటి వరకు ప్రభుత్వం బయపెట్టలేదని, దాన్ని కూడా వెంటనే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. తద్వారా లెక్కలు సరైనవా కావా అన్నది ప్రజలు తేల్చుకోగలుగుతారని తెలిపారు. సర్వే లో పాల్గొని వారికి మరోసారి అవకాశం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, రీ సర్వేకు సంబంధించి విస్తృతంగా ప్రచారం చేయాలని , టోల్ ఫ్రీ నెంబరులో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బీసీల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిందని, అందులో భాగంగానే బీఆర్ఎస్ పార్టీ పదవుల్లో బీసీలకు 51 శాతం అవకాశాలు కల్పిస్తున్నదని గుర్తు చేశారు. 2014 సమగ్ర కుటుంబ సర్వే ద్వారా తేలిన జనాభా ప్రకారం నిధులు ఖర్చు చేసుకున్నామని చెప్పారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ ఉంటే అభివృద్ధిలో భారత్ ఎప్పుడో అమెరికాను దాటిపోయేదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ జాగృతి సంస్థ బీసీలకు న్యాయం కోసం పోరాటం చేస్తుందని, సామాజిక దృక్పథంతో పనిచేస్తున్న సంస్థ తెలంగాణ జాగృతి అని చెప్పారు. జాగృతి పోరాటాల వల్లనే అసెంబ్లీలో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు, బతుకమ్మ పండగకు రాష్ట్ర హోదా సాధ్యమయ్యిందని గుర్తు చేశారు.

# కోడ్ లేని జిల్లాల్లో ఇందిరమ్మ ఇళ్లు

## డిప్యూటి సీఎం భట్టి పాల్గొన్న మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి

హైదరాబాద్‌ఫిబ్రవరి 15ప్రజావినికిడి: : ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వ ర్తించని ఉమ్మడి మహబూబ్‌నగర్, ఉమ్మడి రంగారెడ్డి జి ల్లా ల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించాలని డి ప్యూ టీ సీఎం భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు. సచివాలయంలో శనివారం రెవిన్యూ, హౌసింగ్, సమాచారశా ఖ ఉన్నత అధికారులతో 2025%-%26 బడ్జెట్ ప్రతిపాదనల పై మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలతో కలిసి సమీక్షించారు. రాష్ట్రంలో ఇండ్లు లేని పే దలకు ప్రభుత్వం ఇండ్లు నిర్మించి ఇవ్వాడానికి ఈ ఏడాది ప్ర తి నియోజక వర్గానికి 3500 ఇండ్ల చొప్పున బడ్జెట్‌లో ని ధులు కేటాయించిందని అన్నారు. ముఖ్యమంత్రి సొంత జి ల్లా ఉమ్మడి మహబూబ్‌నగర్



జిల్లాలో ప్రారంభించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఆరు గ్యారంటీల అమలులో భాగమే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమని అన్నారు. వివాదాల కారణంగా కోర్టు కేసుల్లో ఉన్న ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిపి, ఏజీపీలతో ప్రభుత్వ భూవివాద కేసులకు సంబంధించి నిరంతరం మానిటరింగ్ చేయాలన్నారు. కోట్ల రూపాయల విలువైన భూములు ప్రభుత్వానికి దక్కే విధంగా ప్రత్యేక దృష్టి పెట్టాలని రెవెన్యూ అధికారులను డిప్యూటీ సీఎం భట్టి ఆదేశించారు. సినిమా కళాకారులను ప్రోత్సహించడంతో పాటు సమాజ వికాసానికి దోహదపడే విధంగా లఘు చిత్రాల నిర్మాణానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఆలోచనలను, ప్రభుత్వ పథకాలను లఘు చిత్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయడానికి కావలసిన చర్యలు తీసుకోవాలని సమాచార శాఖ అధికారులకు సూచించారు.

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహనగరం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఆవుటర్, రీజినల్ రింగ్ రోడ్డు చుట్టూ పేద, మధ్యతరగతి ప్రజల కోసం శాట్ లైట్ టౌన్ షిప్ నిర్మాణాలపై హౌజింగ్ శాఖ దృష్టి సారించాలని అన్నారు. హైదరాబాద్ మహానగరంలో మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను సాకారం చేయడానికి ఎల్ఐజి, ఎంఐజి, హెచ్ఐజి ఇండ్ల నిర్మాణానికి అనువైన ప్రాంతాలను గుర్తించి, అవసరమైన భూమి కోసం రెవెన్యూ శాఖ ప్రతిపాదనలను పంపించాలన్నారు. గత ప్రభుత్వాలు ఎస్ఆర్ నగర్, బర్కత్‌పూర, కూకట్‌పల్లి, ఈసిఐఎల్ లాంటి ప్రాంతాల్లో హౌజింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఎల్ఐజి, ఎంఐజి, హెచ్ఐజి పేరిట ఇండ్ల నిర్మాణాలు చేయడం వల్ల ఎంతో మంది మధ్యతరగతి ప్రజలకు సొంతింటి కల నెరవేరిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. డిజిటల్ భూ సర్వేకు సంబంధించి ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన కార్యాలయాల జాబితాను సేకరించి, ప్రతి నెల అద్దె చెల్లించడానికి ఆర్థిక శాఖలోప్రత్యేకంగా ఒక సెక్షన్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. కాలుష్యం లేనటు వంటి గ్రీన్ ఎనర్జీని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాల భవనాలపై సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సంపద్ సృష్టించి ఆ సంపదను ఈ రాష్ట్ర ప్రజలకు పంచడమే ఇందిరమ్మ రాజ్యం లక్షమన్నారు. ఈ లక్షానికి అనుగుణంగా అధికారులు ప్రత్యామ్నాయ వనరులపై దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం భట్టి సూచించారు. ఈ సమావేశంలో ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రెవిన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, రెవిన్యూ సెక్రెటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ ఎండి గౌతమ్. సమాచారశాఖ స్పెషల్ కమిషనర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోదీని నేను వ్యక్తిగతంగా తిట్టలేదు

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కులం మీద తాను చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేతలు, బీసీ సంఘాల నేతలు విమర్శలు చేస్తుండటంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. నరేంద్ర మోదీపై చేసిన వ్యాఖ్యలపై ఆయన వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఢిల్లీలో తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.మోదీని తాను వ్యక్తిగతంగా తిట్టలేదని అన్నారు. మోదీ పుట్టుకతో బీసీ కాదని మాత్రమే చెప్పానని వెల్లడించారు. ఆయన పుట్టుకతో బీసీ కాదు కాబట్టే బీసీల పట్ల చిత్తశుద్ధి లేదని అన్నట్లు తెలిపారు. కానీ తన వ్యాఖ్యలను కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ వక్రీకరించారని ఆవేదన వ్యక్తం చేశారు.బీసీలపై ప్రధాన మంత్రికి చిత్తశుద్ధి ఉంటే జనగణనలోనే కులగణన చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కులగణన సమగ్రంగా నిర్వహించామని ఆయన అన్నారు. ఇందులోని వివరాల ఆధారంగా భవిష్యత్తులో కమిషన్ లేదా కమిటీ వేసి ప్రజలకు సంక్షేమ ఫలాలు ఎలా చేరువ చేయాలనే అంశంపై కసరత్తు చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.తెలంగాణలో జరిగిన కుల గణన దేశానికి రోడ్డు మ్యాప్ అన్నారు. కుల గణన ద్వారా ప్రజా సంక్షేమానికి బాటలు వేస్తున్నామని అన్నారు. రాహుల్ గాంధీ చెప్పినట్లుగా కచ్చితంగా చేస్తానని ఆయన అన్నారు. రాహుల్ గాంధీతో జరిగిన భేటీలో మంత్రివర్గ విస్తరణ అంశం చర్చకు రాలేదని స్పష్టం చేశారు. బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును తీసుకువస్తామని అన్నారు.

## ఇదిగో సిరా చుక్క!

(మొదటి పేజీ తరువాయి)

జర్మనీలోని మ్యూనిచ్ నగరంలో 61వ మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్ జరుగుతోంది. ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజాస్వామ్యం కష్టాల్లో కూరుకుపోయిందా? అని అడిగిన ప్రశ్నపై ఆయన మాట్లాడారు.ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందనే వాదనతో తాను ఏకీభవించనని ఆయన అన్నారు. భారత ఎన్నికల ప్రక్రియపై తనకు విశ్వాసం ఉందని వ్యాఖ్యానించారు. భారత్‌లో ఎన్నికల ఫలితాలు విడుదలైన తర్వాత ఎలాంటి వివాదాలు ఉండవని చెప్పారు.ప్రజాస్వామ్యం మన అవసరాలు తీర్చదని ఒక సెనేటర్ వ్యాఖ్యానించారు. దీనికి జైశంకర్ బదులిస్తూ, ప్రజాస్వామ్య భారత్ దాదాపు 800 మిలియన్ల మందికి పోషకాహార సహాయాన్ని అందిస్తోందని వెల్లడించారు.కొన్ని ప్రాంతాల్లో ప్రజాస్వామ్యం సమర్థవంతంగా పనిచేస్తుండగా, మరికొన్ని ప్రాంతాల్లో సవాళ్లు ఎదురవుతున్నాయనే విషయాన్ని మాత్రం అంగీకరిస్తున్నట్లు చెప్పారు. అన్ని ప్రాంతాల్లో దీనిని ఒకేవిధంగా పరిగణనలోకి తీసుకోవద్దన్నారు. భారత్ బలమైన ప్రజాస్వామ్య దేశమని ఆయన అన్నారు. దేశంలో రాజకీయ నిరాశావాదం ప్రబలంగా ఉందన్న వాదనలను ఆయన ఖండించారు.

## తలసేమియా బాధితులకోసంఎన్టీఆర్ ట్రస్ట్ మ్యూజికల్ నైట్

(మొదటి పేజీ తరువాయి)

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హ్యాట్రిక్ ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు, పవన్, బాలయ్య ఒకే టేబుల్ వద్ద కూర్చుని తమన్ సంగీత విభావరిని ఆస్వాదించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ఇటీవల మాట్లాడుతూ, సాధారణంగా చంద్రబాబు ఖర్చులకు తానే డబ్బులు ఇస్తుంటానని, కానీ ఈ కార్యక్రమం కోసం చంద్రబాబు తన సొంత ఖాతాలోంచి డబ్బు తీసి టికెట్ కొన్నారని వెల్లడించారు. చంద్రబాబు ఒక టేబుల్ బుక్ చేసుకున్నారని తెలిపారు. కాగా, కూటమి ప్రభుత్వ పెద్దలు ఒకే టేబుల్ వద్ద కూర్చున్న దృశ్యాలతో కూడిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.

## అప్పులపాలైన అన్నదాతలపైఎందుకు ఇంత కక్ష?

(మొదటి పేజీ తరువాయి)

పంటలు ఎండుతున్నా పట్టింపు లేదు కానీ,రైతన్నలు కష్టాల్లో ఉంటే వారిని వేధింపులకు గురిచేయడం ఏమాత్రం న్యాయం కాదన్నారు. తమప్రభుత్వం రద్దుచేసిన నీటితీరువాను ఐదేళ్ల తరువాత ఇప్పుడు వసూళ్లకు తెగబడతారా ? రైతులంటే కాంగ్రెస్‌కు అంత అలుసైపోయారా ? ఓట్లనాడు ప్రేమ ఒలకబోసి అధికారంలోకి వచ్చాక వారికి నరకం చూపిస్తారా ? అని ప్రశ్నల వర్షం కురిపించారు. రూ.2 లక్షల రుణమాఫీ సక్కగ చేయలేదని, రైతు భరోసాకు సవాలక్ష ఆంక్షలు పెట్టి రైతన్నను సంక్షోభంలోకి నెట్టింది మీరు కాదా అని కేటీఆర్ నిలదీశారు. వ్యవసాయరంగంలో సంతోషం ఆనవాళ్లు చెరిపేసి సమైక్యరాష్ట్రంలో పీడించిన సంక్షోభం ఆనవాళ్లకు తెరదీస్తామని అంటే రాష్ట్ర రైతాంగం సహించదని, సంఘటితంగా పోరాడుతుందని కేటీఆర్ హెచ్చరించారు.

## మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణకు కేంద్రం నిధులు కేటాయించడం లేదన్నది పూర్తిగా అవాస్తమన్నారు. తెలంగాణకు ఇచ్చిన నిధులపై బహిరంగ చర్చకు సిద్ధమా అని రేవంత్ ప్రభుత్వానికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణలో జాతీయ రహదారుల కోసం లక్షా 20వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. రూ. 80వేల కోట్ల పనులు నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. కేంద్రం నుంచి రీజనల్ రింగ్ రోడ్, మెగా టెక్స్ టైల్ పార్క్, రైల్వే కోచ్ తెచ్చామని ఉద్ఘాటించారు. శనివారం నల్గొండలో కిషన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులి సరోత్తమ్ రెడ్డిని గెలిపించాలని కోరారు. మూడు ఎన్నికల్లోనూ పోటీ చేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే అని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల అకాంక్షల కోసం బీజేపీ పనిచేస్తుందని అన్నారు. రూ. 7వేల కోట్లతో రామగుండంలో యూరియా ఉత్పత్తి చేసే పరిశ్రమ ఏర్పాటుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భూమి పూజ చేశారని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. ఎరువులకు సబ్సిడీ ఇస్తూ రైతులను బీజేపీ ఆదుకుంటుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు కేంద్రం ఏం ఇచ్చిందని అడగడం ఫ్యాషన్‌గా మారిందని విమర్శించారు. 2014 మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణను పూర్తిగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే దివాలా తీయించామని ఆరోపించారు. 11 ఏళ్లలో రూ.10 లక్షల కోట్లు రెండు పార్టీలు కలిసి అప్పులు చేశాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేస్తున్నారని మండిపడ్డారు. అద్భుతమైన తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## తెలంగాణలో ఎమ్మెల్సీ కోడ్ రేషన్ కార్డుల జారీలో కొంత ఆలస్యం


హైదరాబాద్,ఫిబ్రవరి 15ప్రజావినికిడి: :తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు పక్రియ కొనసాగుతోంది. నూతనంగా దరఖాస్తు చేసే చాన్స్ కూడా కల్పిస్తోంది. దీంతో మీ-సేవా కేంద్రాల దగ్గర భారీగా జనం బారులు తీరుతున్నారు. గత రెండ్రోజుల నుంచి మీ-సేవా సెంటర్ల దగ్గర భారీగా రద్దీ నెలకొంటోంది. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నా కార్డు రాకపోవడంతో వాళ్లలో చాలా మంది మీ-సేవలో తిరిగి దరఖాస్తు చేసుకుంటున్నారు. అయితే ఈ ప్రక్రియ కొంత ఆలస్యం కానుందని సమాచారం. ప్రస్తుతం తెలంగాణలోని పలు జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉంది. మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ స్థానానికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక జరగనుంది. అటు మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంగనర్‌లో టీచర్ ఎమ్మెల్సీకి నగారా మోగింది. ఫిబ్రవరి 27వ తేదీన పోలింగ్ జరగనుంది. ఎన్నికల కారణంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చింది. దీంతో ఇది ముగిసేవరకు రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియ నిలిచిపోనుంది. గ్యాడ్యుయేట్, ఎమ్మెల్సీ ఎలక్షన్ ముగిశాకే నూతన రేషన్ కార్డుల జారీ పక్రియ మొదలవనుందని తెలుస్తోంది. అయితే కార్డుల కోసం దరఖాస్తు పక్రియ మాత్రం కొనసాగుతుందని.. ఇది నిరంతర పక్రియ అని, మీ-సేవా కేంద్రాల్లో అప్లయ్ చేసుకోవాలని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఎప్పటికప్పుడు దరఖాస్తులను పరిశీలించి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని అంటున్నారు.

# అభిన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం..



ప్రజావినికిడి,(హయత్ నగర్):
ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అభిన చారిటబుల్ ట్రస్ట్ డాక్టర్ మణిదీప్అన్నారు.మండల కేంద్రంలో శుక్రవారం వీరభద్ర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అదేవిధంగా ముత్తూట్ ఫైనాన్స్ వారి సహకారంతో అభిన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అభిన చారిటబుల్ ట్రస్ట్ డాక్టర్ మణిదీప్ అన్నారు.మండల కేంద్రంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.మాట్లాడుతూ,ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు. ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు.ప్రతిరోజు యోగ,వాకింగ్ చేయాలన్నారు. తినే ఆహారంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అబీనా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు అలాగే వీరభద్ర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ముత్తూట్ ఫైనాన్స్ వారి సహకారం,దండిగా సుధాకర్ తదితరులు ఉన్నారు.

## పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ డిపోచంపల్లిలో శనివారం దుండిగల్ బీఆర్ఎస్ మునిసిపల్ యూత్ వైస్ ప్రెసిడెంట్ ఆనబోయిన శ్రీకాంత్ యాదవ్ కుమార్తె పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా ఆయన చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ మహేందర్ యాదవ్ మరియు స్థానిక నాయకులు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అబద్దాలను ప్రచారం చేయడం ముఖ్యమంత్రికి తగదు..

**మోడీ కులం గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ కు లేదు.. - బిజెపి రజక సెల్ రాష్ట్ర కన్వీనర్ రాజేశ్వరి..**



ప్రజావినికిడి,(మెట్టుగూడ):
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బీసీ కులానికి చెందినవారు కాదని లీగల్లీ కన్వెర్టెడ్ బిసి అని వ్యాఖ్యానించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనాయకులు అయినా సోనియా, రాహుల్,ప్రియాంకలు ఏ కులానికి చెందినవారో స్పష్టం చేయాలని బిజెపి రజక సెల్ రాష్ట్ర కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి డిమాండ్ చేశారు. తెలంగాణాలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఒక్క మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఏఒక్క పథకం కూడా అమలు చేయలేదని కానీ అన్ని అమలు చేసినట్లుగా అబద్దాలు ప్రచారం చేయడం ముఖ్యమంత్రికి తగదని అన్నారు.గత ఖరీఫ్ లో ఇవ్వాల్సిన రైతు భరోసా ఇవ్వలేదని ఇప్పుడు గత ఖరీఫ్ సీజన్ మరియు ప్రస్తుత రబీ సీజన్ రెండు పంటలకు కలిపి పన్నెండు వేలు రైతు భరోసా ఇచ్చి రైతులను ఆదుకోవాలని అన్నారు.పేదవారికి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని ఖాళీ జాగా ఉంటే అయిదు లక్షలు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఏఒక్కరికి ఇవ్వలేదని అన్నారు.అయిదు వందలకే సిలిండర్ ఇవ్వడం లేదని అన్ని రకాల వడ్లకు అయిదు వందలు బోనస్ అని కేవలం సన్న వడ్లకు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారని అన్నారు.దేశంలో తెలంగాణా రాష్ట్రం తప్ప ఏరాష్ట్రము రుణమాఫీ చేయలేదని గప్పాలు కొడుతూ, రైతు రుణమాఫీ కొందరికే చేసి అందరికి చేసినట్లు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు.భూమిలేని వ్యవసాయ కూలీలకు, ఆటో డ్రైవర్లకు ఏటా పన్నెండు వేల చొప్పున ఇస్తామని ఇంతవరకు ఏఒక్కరికి ఇవ్వలేదని ఒకవేళ ఇచ్చినట్లయితే చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. కామారెడ్డి ప్రజలు ఒక్క కేసీఆర్ ఒక్కరినే బండకేసి కొట్టలేదని రేవంత్ రెడ్డిని కూడా బండకేసి కొట్టిన విషయం మరచిపోకూడదు అన్నారు.1931లో బ్రిటిష్ కాలంలో కులగణన జరిగితే 95 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేసిందని బిజెపి ప్రభుత్వం మూడు సార్లు అధికారంలోకి వచ్చిన ఎందుకు చేయలేదని ప్రశ్నించడం సిగ్గుచేటని అరవై ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కులగణన చేయకుండా గుడ్డి గుర్రాల పండ్లు తోమింద్రా అని ఎద్దేవాచేశారు.ఎస్సీ వర్గీకరణ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం చేసినట్లు ముఖ్యమంత్రి చెప్పడం మందికి పుట్టిన పిల్లల్ని మనకు పుట్టిన పిల్లలు అని సంబుర పడ్డట్టుందని అన్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ లు నిధులు తేవడం లేదని ముఖ్యమంత్రి ఆరోపిస్తుంటే కాంగ్రెస్ పార్టీ ఎంపీలు కేంద్రం నుండి పది నెలల్లో యాభై వేల కోట్లు నిధులు కేంద్రం నుండి తెచ్చాం అనడం ఇందుకు నిదర్శనం అన్నారు.తెలంగాణా రాష్ట్రం నుండి వంద కోట్ల నిధులు పన్నుల రూపంలో పోతుంటే 42%మాత్రమే రాష్ట్రానికి తిరిగి ఇస్తున్నారని ఇది అన్యాయం అన్న ముఖ్యమంత్రి తెలంగాణాలో అత్యధిక ఆదాయం హైదరాబాద్ నగరం నుండి మాత్రమే వస్తుందని అలాంటప్పుడు హైదరాబాద్ నగర అభివృద్ధికే ఖర్చు చేయకుండా మిగతా జిల్లాలలోని 118 నియోజకవర్గాలకు అంతంత మాత్రమే ఇచ్చి ఒక్క కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి వేల కోట్ల రూపాయలు ఎందుకు వెచ్చిస్తున్నారని ప్రశ్నించారు.ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతగాక కేంద్రంపై విమర్శలు చేయడం మానుకోవాలని ప్రపంచంలోనే అతిపెద్ద దేశం అయిన అమెరికా నరేంద్ర మోడీకి ఇచ్చిన గౌరవాన్ని జీర్ణించుకోలేక చౌకబారు విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా సెట్ కో కన్వీనర్ సరోజ మెట్టుగూడ డివిజన్ అధ్యక్షులు ఓబీసీ మోర్చా అధ్యక్షులు అవుల గణేష్ పాల్గొన్నారు.

# ఒమేగా డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు







ప్రజావినికిడి,(నాగోల్):బాల్యం నుంచి విద్యార్థులు ఎదిగి వారి కలలను సాకారం చేసుకునే వేదిక డిగ్రీ కాలేజీలని ఒమేగా డిగ్రీ కళాశాలల అధినేత నాగం మోహన్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఒమెగా డిగ్రీ కళాశాల హబ్సిగూడ బ్రాంచ్ వారు నాగోల్ పరిధి లోని నిమంత్రన్ ప్యాలెస్ లో శనివారం నిర్వహించిన వార్షికోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,20 సంవత్సరాల నుంచి దిగ్విజయంగా ఒమెగా డిగ్రీ కళాశాల 20 బ్రాంచీలతో కొనసాగుతోందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం కళాశాలల నుంచి వేల మంది విద్యార్థులను ఇంజనీర్లుగా, డాక్టర్లు గా, ప్రభుత్వ ఉద్యోగులగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు వారి కలలను సాకారం చేసుకునేదుకు మా ఒమెగా కాలేజీ సరైన వేదిక అని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో చూపర్లను అలరించారు.ఈ కార్యక్రమంలో ఒమేగా విద్యా సంస్థల వైస్ చైర్మన్ మాలతి రెడ్డి హబ్సిగూడ బ్రాంచ్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, అధ్యాపకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ 286వ,జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..




ప్రజావినికిడి,(బండ్లగూడ):
బంజారాల ఆరాధ్య దైవం బంజారాల హక్కుల స్ఫూర్తి ప్రదాత సంతు సేవాలాల్ మహారాజ్ 286వ,జయంతి సందర్బంగా మైలార్దేవురుపల్లి డివిజన్ భవాని కాలనీ ప్రేమావతిపేట్ పార్కులలో అలాగే బండ్లగూడ జాగిర్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్పూర్ లోని ఎర్రకుంట తండా లోని సతసేవలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్.. అనంతరం ఆయన మాట్లాడుతూ, సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా బంజారా బిడ్డలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమాజంలో బంజారాల జాతి చైతన్యం కోసం వారి యొక్క హక్కుల కోసం వారి యొక్క అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేసి వారి అభివృద్ధికి బాటలు వేసినటువంటి మహనీయుడు సంత సేవాలాల్ మహారాజ్ ఈ దేశంలో బంజారాల కోసం వారి యొక్క అభివృద్ధి కోసం ఎంతగానో తాపత్రయపడి వారికి ఒక గౌరవమైనటువంటి స్థానాన్ని కల్పించినటువంటి మహెూన్నతమైన వ్యక్తి సంత్ సేవాలాల్ మహారాజ్. సేవాలాల్ మహారాజ్ ఆశయాలకు అనుగుణంగా సామాజిక వర్గం యొక్క అభివృద్ధికి పాటుపడే విధంగా మెలగాలని వారి ఆశయ సాధనలో బహుజనులందరూ ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో బంజారా బిడ్డలు స్థానికులు ఆయన వెంట ఉన్నారు.

## కల్లోజి రవి కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి..




ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ క్రిస్టియన్ మైనార్టీ కాంగ్రెస్ రాష్ట్ర కార్య నిర్వహణ సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ఇంచార్జి కో -ఆర్డినేటర్ కల్లోజి రవి కుమార్ తన పుట్టినరోజు సందర్బంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం హన్మంత్ రెడ్డి శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ దయానిది సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుమార్ భూపతి, 130డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ,ధ్వజస్తంభం ప్రతిష్టాపన

**ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సి నవీన్ రెడ్డి..మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి..**





ప్రజావినికిడి,(వనపర్తి):వనపర్తి జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మున్సిపల్ కేంద్రంలో శ్రీ కృష్ణ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ, ధ్వజస్తంభం ప్రతిష్టాపన, నంద వాసుదేవ,దేవకి వసుదేవుడు విగ్రహాల ప్రతిష్టాపన పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ కుమార్ రెడ్డి,దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు జడ్పి టిసిలు,మున్సిపల్ చైర్మన్ లు చిన్సిలర్స్, ఎంపిటిసిలు,సర్పంచు లు,మండల పార్టీ అధ్యక్షులు బిఆర్ఎస్ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

# ధర్మాన్ని పునరుద్ధరించింది శ్రీలక్ష్మి నరసింహస్వామి..

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్..**

**నరసింహస్వామి కళ్యాణం కమనీయం..**
**జిల్లేడు చౌదరి కూడా మండలం ముష్టిపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం..**



ప్రజావినికిడి,( కొందుర్గు):
దుష్టశిక్షణ కోసం శ్రీ మహావిష్ణువు ఎన్నో అవతారాలలో యుగయుగాన అవతరించారని అలాంటి అవతారాలలో 21 ముఖ్య అవతారాలను ఏకవింశతి అవతారములు అంటారని అందులో అతిముఖ్యమైన 10 అవతారాలను దశావతారాలు అంటామని ఈ దశావతారాలలో నాలుగవ అవతారము నారసింహావతారమనీ మహాలక్ష్మిని సంబోధించే "శ్రీ" పదాన్ని చేర్చి శ్రీనారసింహుడని ఈ అవతార మూర్తిని స్మరిస్తారుని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని జిల్లేడు చౌదరి గూడెం మండలం ముష్టిపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కళ్యాణంలో పాల్గొని స్వామి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.గ్రామాల్లో ఐక్యమత్యంగా జరుపుకునే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని అంజయ్య యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు హఫీజ్, నాయకులు సత్య ప్రమోద్,బాబూరావు, వెంకటేష్,వెంకట్ రెడ్డి, క్యాత్రమోని నర్సింలు, శ్రీశైలం,శివరాజ్ యాదవ్, హన్య నాయక్,చంద్రశేఖర్, అంకం శేఖర్,మల్లేష్, రమేష్, గోవిందు, జంగయ్య, ధీమ గణేష్,సాగర్, నర్సింలు,లింగం గౌడ్, వెంకన్న,జహంగీర్ తదితరులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సేవాలాల్ బోధనలు అందరికీ స్ఫూర్తి..

ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి..

సేవాలాల్ జయంతి సందర్భంగా ఇముల్ నర్వాలో భారీ ర్యాలీ..

ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,జడ్పిటిసి శ్రీలత సత్యనారాయణ..



**ప్రజావినికిడి,(కొత్తూరు):** సేవాలాల్ బోధనలు అందరికీ స్ఫూర్తి అని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు.కొత్తూరు మండలంలోని ఇములనర్వాలో గిరిజనుల ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా భారీ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ కుమార్ రెడ్డి,సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,జడ్పిటిసి శ్రీలత సత్యనారాయణ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజయ్ నాయక్,శివా చారి,సాగర్,గోపాల్ నాయక్,శ్రీరాములు యాదవ్,గోపి, రవి,రాములు,రాము, వినోద్,హన్మంత్, మల్లేష్,శంకర్, నర్సింహా, బి ఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కలిసిన ప్రజలు..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా పలు సమస్యలు



పరిష్కరించాలని విన్నవించారు.వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు.సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా పలు శుభకార్యాల వేడుకల్లో,వివాహ వేడుకలు అలాగే పలు జాతర మహోత్సవ కార్యక్రమాలలో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు. దుండిగల్ మున్సిపాలిటీ డిపోచంపల్లి 9వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ మహేందర్ యాదవ్ జన్మదిన సందర్భంగా ఎమ్మెల్సీని శంభీపూర్ రాజు ను మర్యాదపూర్వకంగా కలిసారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ని అందజేసిన

## టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.. కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పునారెడ్డి..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 డివిజన్ గాజులరామారంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ని అందజేసిన.టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పునారెడ్డి ఈ సందర్భంగా పున్నారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు కాంగ్రెస్ (ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ) ప్రభుత్వం ఎప్పుడు అందుబాటులో ఉంటుందని తెలియజేయడం జరిగినది.లబ్ధిదారుడు తిరుపతి మాట్లాడుతూ, ప్రభుత్వం నుంచి వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ తనకి ఎంతగానో ఉపయోగపడుతుందని ఆనందం వ్యక్తం చేయడం జరిగినది.

# ముక్తీశ్వరస్వామి దేవాలయ పునః ప్రతిష్టాపన మహోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..

ప్రజావినికిడి,(నార్సింగి):
నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో గండిపేట్ లో పల్లె ప్రశాంత్ యాదవ్ ధర్మ కర్తత్వం వహించి పునర్మించిన శ్రీ ముక్తీశ్వరస్వామి దేవాలయ పునః ప్రతిష్టాపన మహోత్సవ లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఎమ్మెల్యే తో పాటు ఇతరులు కూడా ఉన్నారు.



# సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పర్యటనను విజయవంతం చేయండి..

## సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్ పిలుపు..

ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
ఈనెల ఫిబ్రవరి 20న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి మేడ్చల్ జిల్లా కౌన్సిల్,కార్యవర్గ సమావేశాల సందర్భంగా వస్తున్నారని కావున సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా శనివారం గాంధీనగర్ ఏఐటీయూసీ



కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో పిలుపునివ్వడం జరిగింది.ఈ సమావేశానికి మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు మరియు కౌన్సిల్ సభ్యులు మండల కార్యదర్శులు పాల్గొని భవిష్యత్తులో పార్టీ నిర్మాణం పైన చర్చిస్తారని అదేవిధంగా ప్రభుత్వంఅవలంబిస్తున్నటువంటి విధానాలు, ప్రజలకు ఎలా ఉపయోగపడుతున్నాయి, జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు కబ్జాకు గురవుతున్నటువంటి ప్రభుత్వ భూములు, చెరువులు వాటి పరిరక్షణ కొరకు ఏర్పడినటు వంటి హైడ్రా పని తీరు పైన కూడా చర్చిస్తారని అన్నారు. జిల్లాతో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం చర్చలు ఉంటాయని కుదిరితే నియోజకవర్గంలో కబ్జాలకు గురవుతున్నటువంటి ప్రభుత్వభూములను ప్రభుత్వచెరువులనుసందర్శిస్తారని,ముఖ్యంగా పరికిచెరువును గాజులరామారంలో అన్యాక్రాంతమవుతున్నటువంటి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ భూములను సందర్శిస్తారని అదేవిధంగా ప్రభుత్వం కబ్జాదారులకు సహకరిస్తూ పేదవాళ్లు గుడిసె లేస్తే మాత్రం తొలగిస్తున్నారని రాబోవు రోజుల్లో గతంలో గుడిసెలు వేసుకున్నటువంటి పేదవాళ్ళందర్నీ సమీకరించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే వేలాదిమంది ఇండ్లు లేని వాళ్లను సమీకరించి ఇక్కడి నుంచి పాదయాత్రగా హైకోర్టుకు వెళ్లి అక్కడే ప్రజలందరి తరఫున న్యాయమూర్తులకు ఇక్కడజరుగుతున్నటువంటి కబ్జాలను తెలియజేస్తామని ఈ సందర్భంగా అనేక అంశాల పైన కూడా చర్చలు జరుగుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉజ్జిని హరినాథ్ రావు జిల్లా కౌన్సిల్ సభ్యులు నరసయ్య శాఖ కార్యదర్శి యాకూబ్ నాయకులు కుమార్,పూర్ణచందర్ పాల్గొన్నారు.

# రాజీవ్ స్వగృహ జనరల్ మేనేజర్ నరేందర్ రెడ్డి ని కలిసి న

## నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ పలు సమస్యల పైన వినతిపత్రం అందజేత..





ప్రజావినికిడి,(నాగోల్):
శనివారం రోజు నాగోల్ డివిజన్ పరిధిలోని సహాభవన టౌన్ షిప్ లోని పలు సమస్యల గురించి రాజీవ్ స్వగృహ జనరల్ మేనేజర్ నరేందర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్
ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,
సహాభవన టౌన్ షిప్ లో కాంపౌండ్ వాల్ సరిగా లేకపోవడం వలన బయట జంతువులు టౌన్ షిప్ లోకి వస్తున్నాయి. దానివలన టౌన్ షిప్ లో ఉండే వారికి ఇబ్బందిగా ఉన్నది.సహాభావణ టౌన్ షిప్ కొనుగోలు చేసిన 2 సంవత్సరాల తరువాత కూడా సెల్లార్ ప్రాంతంనీ అప్పగించబడలేదు అలాగే వృర్థలు నీటి పైపుల నుండి అనేక లీకేజీలు ఉన్నాయి, దీని కారణంగా నివాసితులు తమ వాహనాలను రోడ్డుపైనే ఉంచాల్సి వస్తుంది.గత సంవత్సరం, టిఆర్ఎస్సిఎల్ వర్షపు నీటి లీకేజీని ఆపడానికి ప్రతి టవర్ పైకప్పుపై కొన్ని పునరుద్ధరణలు చేసింది,కానీ నిర్మాణంలో వైఫల్యం కారణంగా 11 సిరీస్‌లలోని అన్ని టవర్లలోని అన్ని ఫ్లాట్‌ల గోడలు ఆగిపోయాయి అలాగే దెబ్బతింటున్నాయి.అనంతరం జనరల్ మేనేజర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది.వారు సానుకూలంగా స్పందించి వెంటనే అన్ని సమస్యలను పూర్తి చేస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది.

# నెట్‌జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం

## డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి

హైదరాబాద్,
ఫిబ్రవరి15ప్రజావినికిడి: ఫ్యూచర్ సిటీని నెట్‌జీరో సిటీగా నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఐజీబీసీ ఆధ్వర్యంలో నోవాటెల్‌లో నిర్వహిస్తున్న గ్రీన్ తెలంగాణ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ‘ప్రపంచానికే ఆదర్శంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తాం. ప్రభుత్వ




అంకితభావం చాటిచెప్పడానికే ఐజీబీసీతో ఫ్యూచర్ సిటీపై ఎంఓయూ కుదుర్చు కున్నాం. రాష్ట్రాభివృద్ధి, అన్ని వర్గాల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకునే ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలు ఉంటాయి. పర్యావరణ పరిరక్షణ కోసం ఇప్పటికే కొన్ని నిర్ణయాలు తీసుకున్నాం. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెంచేలా మినహాయింపునిచ్చాం. రాష్ట్ర ఆదాయం తగ్గుతుందని తెలిసినా.. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఈవీ పాలసీ తీసుకొచ్చాం. హైదరాబాద్ నగర మౌలిక సదుపాయాలను మరింత పెంచేలా రూ.10 వేల కోట్లను కేటాయించాం. మూసీ సుందరీకరణ చేపట్టాం. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో స్థిరాస్తి రంగం ఆశించిన స్థాయిలో ఉంది. స్థిరాస్తి వ్యాపారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది‘ అని భట్టి అన్నారు.

# సికింద్రాబాద్‌లో భారీగా గంజాయి పట్టివేత

హైదరాబాద్,ఫిబ్రవరి15ప్రజావినికిడి: సికింద్రాబాద్‌లో గంజాయి కలకలం రేపుతోంది. 15 కేజీల గంజాయిని ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీమ్ సీజ్ చేశారు. ఒరిస్సా నుండి సికింద్రాబాద్ మీదుగా ఉత్తర్‌ప్రదేశ్‌కు గంజాయి స్మగ్లింగ్ చేస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో టాస్క్‌ఫోర్స్ టీమ్ మాటు వేసి పట్టుకున్నారు. ఉత్తర్?ప్రదేశ్ నుండి ఒరిస్సా వెళ్లి గంజాయి కొనుగోలు చేస్తున్నాడు కేటుగాడు. పోలీసులకు ఏమాత్రం అనుమానం రాకుండా కొనుగోలు చేసిన గంజాయితో ఒరిస్సా నుండి సికింద్రాబాద్ చేరుకుంటున్నాడు. యూపీ నుండి తన స్నేహితుడిని పిలిపించి గంజాయి అప్పగిస్తున్నాడు. తను కాకుండా తన స్నేహితుడితో గంజాయి స్మగ్లింగ్ చేయిస్తున్నాడు. ఈ గ్యాంగ్ యూపీలో గంజాయి విక్రయిస్తుంది. అయితే.. సికింద్రాబాద్‌లో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీమ్ ఈ గ్యాంగ్ ఆట కట్టించింది. ఔఆఖా యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. ఇదిలా ఉంటే.. ఐదురోజుల క్రితం సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్స్ పరిధిలో భారీగా గంజాయి పట్టుకున్నారు పోలీసులు. కారులో దాదాపు 10 కిలోల గంజాయిని తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడింది. గంజాయి తరలిస్తున్న ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను అరెస్ట్ చేశారు. అనంతరం పట్టుబడిన గంజాయిని పోలీసులు సీజ్ చేశారు. నిందితులు ఇద్దరు హైదరాబాద్ లో ఓ ప్రముఖ కంపెనీలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్లుగా పని చేస్తున్నారు. ఆంధ్ర నుంచి హైదరాబాద్ కి గంజాయి అక్రమరవాణా చేసి విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

# కులగణన చేస్తే..రాహుల్ కులం చెబుతారు

## బిజెపి విమర్శలకు పిసిసి చీఫ్ ఎదురుదాడి



హైదరాబాద్,ఫిబ్రవరి15ప్రజావినికిడి: :ప్రధాని మోడీ బీసీ కాదంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో కాకరేపుతున్నాయి. సీఎం రేవంత్ కామెంట్స్‌కు బీజేపీ నేతలు ధీటుగా బదులిస్తున్నారు. మోడీ కులం గురించి మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీది ఏ కులం, ఏ మతమో చెప్పాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. ఈ క్రమంలో బండి సంజయ్ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు.శనివారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీపై బీజేపీ ఎంపీలు బట్టేబాజ్ మాటలు మాట్లాడ్తున్నారని మండిపడ్డారు. దేశం కోసం తూటాలకు బలై ప్రాణ త్యాగం చేసిన గాంధీ కుటుంబ గురించి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కులానికి అతీతంగా రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వానికి దమ్ముంటే.. దేశ వ్యాప్తంగా కులగణన చేసి బీసీల పట్ల కేంద్రానిది స్టాండ్ ఏందో చెప్పండి.. అప్పుడు రాహుల్ గాంధీ కులం గురించి చెబుతారని సవాల్ విసిరారు. రాహుల్ గాంధీ కులం అడగడం ఎందుకు..? బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా కుల గణన చేయిస్తే.. రాహుల్ గాంధీనే ఆయన కులం ఏదో చెప్తారు. రాహుల్ గాంధీనే సర్వేకి వెళ్ళిన వారికి సంతకం పెట్టి మరీ ఆయన కులం, మతం ఏంటో చెప్తారు. దమ్ముంటే దేశవ్యాప్తంగా కుల గణన చేయండి‘ అని బీజేపీ నేతలకు మహేష్ గౌడ్ ఛాలెంజ్ విసిరారు. ప్రధాని మోడీ బీసీ కాదని.. హాట్ కామెంట్స్ చేశారు. మోడీ పుట్టుకతో బీసీ కాదని.. ఆయన సీఎం అయ్యాక మోడీ కులాన్ని బీసీలో కలిపారని సంచలన వ్యాఖ్యలు చేశారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# ఆటో అదుపుతప్పి కూలీలకు గాయాలు



అనంతగిరి ఫిబ్రవరి 15ప్రజావినికిడి:
అనంతగిరి మండలం బొజ్జగూడెం తండా గ్రామ సీసీ రోడ్డు పనులకు కోదాడ పట్టణానికి చెందిన ఏడుగురు కూలీలు బొజ్జగూడెం తండాకు టాటా ఏసీ ఆటోలో బయలుదేరి వస్తుండగా తండ గ్రామం లోపలకు వెళ్లే రహదారి వద్ద శనివారం ఆటో అదుపుతప్పి పంట పొలాల్లో పడిపోయింది ఈ ఘటన లో ఏడుగురు కూలీలకు గాయాల అవడంతో అటాహుటిన స్థానికులు అంబులెన్స్ కు సమాచారం ఇచ్చి కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఎన్టీఆర్ ట్రస్ట్ కు పవన్ కల్యాణ్ రూ.50 లక్షల భారీ విరాళం

**విజయవాడలో యుఫోరియా మ్యూజికల్ నైట్**
**ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్యక్రమం**
**హాజరైన పవన్ కల్యాణ్**
**టికెట్ కొనకుండా వచ్చినందుకు గిల్టీగా ఉందని వెల్లడి**
**వేదికపైనే భారీ విరాళం ప్రకటించిన వైనం**




విజయవాడ ఫిబ్రవరి 15ప్రజావినికిడి:
విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ నిర్వహించిన భారీ మ్యూజికల్ నైట్ కు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఎన్టీఆర్ ట్రస్ట్ కు రూ.50 లక్షల భారీ విరాళం ప్రకటించారు. ఈవెంట్ లో ఆయన ప్రసంగించారు.“ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు టికెట్ కొనాలని నాఇ సిబ్బందికి చెప్పాను. ఈ విషయం తెలిసి నారా భువనేశ్వరి గారు... టికెట్ ఎందుకండీ... మీరు కార్యక్రమానికి రండి చాలు అన్నారు. కానీ నాకు టికెట్ కొనకుండా రావడం గిల్టీగా అనిపిస్తోంది. అందుకే నా వంతుగా తలసేమియా బాధితుల సహాయార్థం ఎన్టీఆర్ ట్రస్ట్ కు రూ.50 లక్షల విరాళం ప్రకటిస్తున్నాను. నా దగ్గరికి కూడా కొందరు బాధితులు వస్తుంటారు. అలాంటి వారికి సాయం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గారి కార్యాలయానికి లేఖ రాస్తే ఆయన స్పందన అద్భుతంగా ఉంటుంది. ఎంత సేపూ పనేనా... సహాయంలోనూ వినోదం పొందవచ్చునిఈ మ్యూజికల్ నైట్ ద్వారా నిరూపించారు. ఈ కార్యక్రమానికి సంగీతం అందిస్తున్న మ్యూజిక్ డైరెక్టర్ తమన్ కు అభినందనలు. ఇక, నారా భువనేశ్వరి గారంటే నాకు అమితమైన గౌరవం. ఆమె ఎంత దృఢసంకల్పం ఉన్న వ్యక్తో నాకు తెలుసు. కష్టనష్టాల్లో ఆమె వెనుకంజ వేయకుండా నిలిచిన తీరు స్ఫూర్తిదాయకం. బాలకృష్ణ గారి గురించి చెప్పాలంటే... ఆయనను ఎప్పుడు కలిసినా సర్ అని పిలవాలనిపిస్తుంది. కానీ ఆయన మాత్రం బాలయ్య అని పిలువు అంటుంటారు. బాలకృష్ణ గారి వ్యక్తిత్వం చాలా ప్రత్యేకం... ఆయన ఎవరినీ లెక్క చేసే మనిషి కాదు. తాను అనుకున్న దానిపై గట్టిగా నిలబడతారు. తన నటనతో తరతరాలుగా ప్రేక్షకులను అలరిస్తున్నారు. అటు సినిమాలు, ఇటు సేవలు... అందుకే ఆయనకు కేంద్రం పద్మభూషణ్ ప్రకటించింది” అని పవన్ కల్యాణ్ వివరించారు.

# పది పరీక్షల నిర్వహనకు పటిష్ట భద్రత

**పరీక్షా సెంటర్ల వద్ద 8వేలకు పైగా సీసీ కెమెరాలు**

**40 మంది సిబ్బందితో కమాండ్ సెంటర్**



హైదరాబాద్,ఫిబ్రవరి 15ప్రజావినికిడి:
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో వచ్చే నెల 5వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. అయితే ఈ పరీక్షల్లో పారదర్శకత కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాట్లు చేస్తున్న పరీక్ష కేంద్రాల్లో 8 వేలకిపైగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళికి వివరించారు. ఇప్పటికే ప్రారంభమైన ఇంటర్ ప్రయోగ పరీక్షలపై పర్యవేక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందనీ, వాటిని బోర్డులోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేశామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా కఠినమైన నిఘా ఉంటుందని వివరించారు. దేశ వ్యాప్తంగా ఉన్న విద్యా వ్యవస్థలకు ఇదొక ఉదాహరణగా నిలుస్తుందని ఆయన వివరించారు. ప్రభుత్వ, ప్రైవేట్, రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలలో ఏర్పాటు చేసిన 8 వేలకి పైగా కెమెరాలను పర్యవేక్షించడానికి 40 మంది సిబ్బందితో ఓ కమాండ్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మార్చి 5 నుంచి 25 వరకు జరగనున్న సమయంలో పారదర్శకత, సమగ్రత, భద్రతను నిర్ధారించడం ఈ నిఘా వ్యవస్థ ప్రధాన లక్ష్యం. ఈ మేరకు విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వర్‌రావు, జ్యోత్స్నారెడ్డి పరీక్ష కేంద్రాల్లో కెమెరా వ్యవస్థ పనితీరును పరిశీలించారు. ఇంటర్ పరీక్షల్లో అవకతవకలకు పాల్పడకుండా లీకేజీలను నివారించడానికి, పరీక్ష మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండేలా ఏకకాలంలో పర్యవేక్షించడానికి వీలు కల్పిస్తుంది. ఎస్ఎస్‌సీ హిందీ ట్రాన్స్‌లేటర్స్ పేపర్ 1 ఫలితాలు వచ్చేశాయ్.. ఎంత మంది క్వాలిఫై అయ్యారంటే? స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన కంబైన్డ్ హిందీ ట్రాన్స్‌లేటర్స్ పరీక్ష ఫలితాలు తాజాగా విడుదలయ్యాయి. ఈ మేరకు కమషన్ ప్రకటనను జారీ చేసింది. కంబైన్డ్ హిందీ ట్రాన్స్‌లేటర్స్ (పేపర్-1) పరీక్ష డిసెంబర్ 9న దేశవ్యాప్తంగా కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్ష ద్వారా మొత్తం 312 ఖాళీలు భర్తీ చేయనున్నారు. పేపర్ 1లో క్వాలిఫై అయిన వారికి పేపర్2 (డిస్క్రిప్టివ్) పరీక్షకు హాజరు కావడానికి అవకాశం ఉంటుంది. పేపర్‌లో మొత్తం 2145 మంది అభ్యర్థులు షార్ట్‌లిస్ట్ చేసినట్లు కమిషన్ వెల్లడించింది.

# తప్పుచేసిన వారిని వదిలే ప్రసక్తి లేదు

**గంజాయి సహా మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం**
**రేషన్ బియ్యం అక్రమ రవాణా చేసేవారిపై కఠిన చర్యలు**

## నెల్లూరు పర్యటనలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో సిఎం చంద్రబాబు



నెల్లూరు,ఫిబ్రవరి 15ప్రజావినికిడి:
: రాష్ట్రంలో తప్పు చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గంజాయి సహా మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు ఆయన చెప్పారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా సహా ఇతర నేరాలకు పాల్పడిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. నెల్లూరు జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా కందుకూరు మండలం దూబగుంటలో 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్' కార్యక్రమానికి హాజరయ్యారు. స్థానికులతో కలిసి పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించి ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛాంధ్రలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి. పరిసరాలు శుభ్రంగా ఉండేందుకు అందరూ శ్రమించాలి. ఏపీని స్వచ్ఛాంధ్ర చేయాలని సంకల్పించాం. పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒక్కరోజు కేటాయించాలి. స్వచ్ఛమైన ఆలోచనలు చేస్తేనే రాష్ట్రానికి మేలు జరుగుతుంది. నేరస్థుల పట్ల కఠినంగా ఉంటాం. ఆడబిడ్డల జోలికి వచ్చిన వారిని వదిలేది లేదు. గంజాయి ఉత్పత్తి చేస్తే ఉపేక్షించం. గంజాయి రవాణాదారులపై ఉక్కుపాదం మోపుతున్నాం. గత ప్రభుత్వంలో చెత్తపైనా పన్ను వేసి ప్రజలను వేధించారు. ప్రస్తుతం చెత్తను పునర్వినియోగం చేసేందుకు యోచిస్తున్నాం. చెత్త నుంచి సంపద సృష్టికి ప్రయత్నిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్‌ను వైసీపీ ప్రభుత్వం అప్పుల రాష్ట్రంగా మార్చింది. సంపద సృష్టిస్తేనే అభివృద్ధి జరుగుతుంది. ఏపీలో 50 శాతం పచ్చదనం పెంచేందుకు కృషి చేస్తున్నాం. ప్రతినెలా పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. రాష్ట్రంలో 64 లక్షల మందికి రూ.33 వేలకోట్ల పెన్షన్లు ఇస్తున్నాం. గత ఐదేళ్లుగా రోడ్లపై త్తటెడు మట్టి కూడా వైసీపీ సర్కార్ వేయలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రోడ్లపై గుంతలన్నీ పూడ్చి వేశాం. కేవలం 8 నెలల్లోనే ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. దీపం పథకం కింద మహిళలకు ఉచిత సిలిండర్లు ఇస్తున్నాం. ప్రజల కోసం ఇంకా ఎంతో చేయాలని ఉంది. ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరిగే పరిస్థితి రాకూడదనే.. వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొచ్చాం. సెల్‌ఫోన్ ద్వారానే సేవలు పొందేలా ఏర్పాట్లు చేశాం. ఒక్క మెసేజ్ పెడితే చాలు సర్టిఫికెట్ వచ్చేస్తుంది. యువత ఉద్యోగం చేయడం కాదు.. ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి. ఎన్టీఆర్ హయాంలో మండల వ్యవస్థలు తీసుకువస్తే.. ప్రస్తుతం ప్రజల వద్దకే పాలన మేము తీసుకొచ్చామని' చెప్పారు. కందుకూరులో మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్ ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు.'పట్టణాల్లో 85లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. అక్టోబరు 2 నాటికి చెత్త తొలగించే బాధ్యతను మున్సిపల్‌శాఖకు అప్పగించాం. పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒకరోజు కేటాయించాలి. ప్రజలు మంచిగా ఆలోచిస్తే రాష్ట్రానికి తిరుగులేదు. చెత్తను పునర్వినియోగం చేసి.. సంపద సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాం. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపునకు చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 64 లక్షల మందికి పింఛన్ ఇస్తున్నాం. ఇబ్బందుల్లో ఉన్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. సంపద సృష్టిస్తేనే అభివృద్ధి జరుగుతుంది. నేరస్థుల పట్ల కఠినంగా ఉంటాం. వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తాం. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే వదిలిపెట్టం' అని చంద్రబాబు హెచ్చరించారు. కార్యక్రమంలో మంత్రులు నారాయణ, ఆనం తదితరులు పాల్గొన్నారు.


# మిర్చి పంటకు దక్కని కనీస మద్దతు ధర

**మార్కెట్‌ను పంట ముంచెత్తినా కానరాని కొనుగోళ్లు  పెట్టుబడుల రాక అన్నదాతల ఆందోళన**



గుంటూరు,ఫిబ్రవరి 15ప్రజావినికిడి: గుంటూరు సహా ఖమ్మం, వరంగల్ జిల్లాలు మిర్చిపంటకు పెట్టింది పేరు. ఇక్కడ అతర్జాతీయ నాణ్యతలకు అనుగుణంగా మిర్చి పండుతోంది. అయితే ఏటా రైతులు మిర్చి బస్తాలను వేసుకుని మార్కెట్ యార్డుల్లో పస్తులు ఉంటున్నా ధరలు దక్కడం లేదు. ఈ క్రమంలో మిర్చిబోర్డు కూడా ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం పరిశీలించాలి. ఇప్పటికే పంటలు రాక మొదలయ్యింది. వరంగల్ ఎనుమాముల, ఖమ్మంయార్డులతో పాటు, గుంటూరు మిర్చియార్డుల్లో నిల్వలు గుట్టలుగా కనిపిస్తున్నాయి. గిట్టుబాటు ధర రాక, ఇళ్లల్లో నిల్వ చేసుకునేందుకు అవకాశం లేక ఈ ఏడాది మిర్చి రైతులు అల్లాడుతున్నారు. ఎకరాకు లక్షన్నర రూపాయల నుంచి రెండు లక్షల రూపాయల వరకు పెట్టుబడి అవుతోంది. 15 క్వింటాలు కూడా దిగుబడి రావడం లేదు. గిట్టుబాటు ధర లభించకపోవడం లేదు. దీంతో, తీవ్రంగా నష్టపోతున్నారు. గతేడాది ఫిబ్రవరిలో క్వింటాలుకు రూ.18 వేల నుంచి రూ.20 వేల వరకు ధర పలికింది. ప్రస్తుత ఏడాది రూ.9 వేలకు నుంచి రూ.13 వేల మించి ధర లభించడం లేదు. గత వారం రోజుల్లో క్వింటాలుకు రూ.3 వేలు తగ్గింది. అయినా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయి. వాణిజ్య పంటల్లో పొగాకు, తేయాకు, పసుపు తదితర పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటిస్తోంది. మిర్చికి మాత్రం ప్రకటించడం లేదు. దీంతో, వ్యాపారుల దాయాదక్షిణ్యాలపై రైతులు ఆధారపడాల్సి వస్తోంది. 2018 నుంచి 2023 వరకు ధరలు మెరుగ్గా ఉన్నాయి. గత ఐదేళ్లలో సగటు ధర రూ.18 వేలకు తగ్గలేదు. గరిష్టంగా రూ.27 వేల వరకూ పలికింది. గతేడాది నుంచి ధరల తగ్గుదల ప్రారంభమైంది. మిర్చి ధరలో ఎంత భారీ వ్యత్సాసం ఎందుకు వచ్చిందో ప్రభుత్వం అధ్యయనం చేయాలి. సీజన్ మొదట్లోనే ధర తగ్గితే చివరికి ఎంత పతనం అవుతుందోనని ఆందోళనగా ఉంది. నష్టాలను భరించలేము. గిట్టుబాటు ధర కల్పించాలి.గతేడాది కనీస ధర రూ.12 వేల గరిష్ట ధర రూ.20 వేల వరకు వచ్చింది. ప్రస్తుత ఏడాది కనీస ధర రూ.9 వేలు, గరిష్ట ధర రూ.13 వేలు మాత్రమే వస్తోంది. తేమ శాతం, తాలు సాకులు చూపి ధరను రూ.7 వేలకు కూడా తగ్గించేస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఎగుమతులు లేవని చెబుతున్న వ్యాపారులు రోజుకు లక్ష టిక్కిలు వచ్చినా కొనేస్తున్నారని, తాము పండించిన సరుకు అంతా ఎటుపోతుందోనని ప్రశ్నిస్తున్నారు. బహిరంగ మార్కెట్లో రిటైల్ ధర కిలో రూ.200 నుంచి రూ.220 వరకు పలుకుతుండడాన్ని వారు గుర్తు చేస్తున్నారు. వారం రోజులుగా యార్డుకు సగటున రోజు 90 వేల నుంచి లక్ష టిక్కిల వరకు సరుకు వస్తోంది. ధరల తగ్గుదలపై రైతులు జిల్లాలోని ప్రజాప్రతినిధులపై రైతులు ఒత్తిడి తేగా, స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం తమ ఆర్థిక పరిస్థితి బాగా లేదని రైతులను ఆదుకోవాలని సిఎం చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల టిడిపి ఎంపిలు, ఆ పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకులు లావు శ్రీకృష్ణదేవ రాయలు ఢిల్లీలోని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహన్‌ను కలిశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం భరించాలని కేంద్రం ప్రతిపాదించింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదని, మొత్తం కేంద్రమే భరించాలని ఎంపిలు కోరారు. ఈ అంశంపై ఇంతవరకూ కేంద్రం నుంచి స్పందన లేదు. తక్షణం క్వింటాలుకు రూ.12 వేలు తగ్గకుండా మార్కెట్ ఇంటర్ వెన్షన్ పథకం కింద సాయం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. కేంద్రం ఇంతవరకు సానుకూలంగా స్పందించకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. కనీస మద్ధతు ధర క్వింటాలుకు రూ.15 వేలు ప్రకటించాలని వారు కోరుతున్నారు.

# అక్షరం తేడాతో మేఘాకు రూ.5కోట్ల టోకరా




హైదరాబాద్,ఫిబ్రవరి 15ప్రజావినికిడి:
దేశంలో ప్రముఖ నిర్మాణ సంస్థ మేఘా కంపెనీ యాజమాన్యాన్ని సైతం సైబర్ నేరగాళ్లు బోల్తా కొట్టించారు. నకిలీ ఈమెయిల్ ద్వారా దాదాపు రూ.5 కోట్ల 47 లక్షలు సైబర్ నేరగాళ్లు కొట్టేశారు. ఈ విషయాన్ని గుర్తించిన సదరు కంపెనీ తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోను ఆశ్రయిం చింది. సైబర్ మోసంపై మేఘా సంస్థ అకౌంట్ మేనేజర్ శ్రీహరి సైబర్ సెక్యూరిటీ బ్యూరోకి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. మేఘా కంపెనీకి అవసరమైన ఎక్విమెంట్‌ను నెదర్లాండ్స్‌కు చెందిన కంపెనీకి ఆర్డర్స్ ఇచ్చారు. ఆ కంపెనీకి ఆన్‌లైన్ ద్వారా డబ్బులు చెల్లింపులు చేశారు.చెల్లింపుల తర్వాత ప్రతిసారి కన్ఫర్మేషన్ మెయిల్ వచ్చేది. ఇక్కడే సైబర్ నేరగాళ్లు ఆ కంపెనీ లాగానే ఈ మెయిల్‌లో ఒక అక్షరం మార్చి మెయిల్ చేశారు. కొన్ని కారణాల వల్ల మీరు పంపించే అకౌంట్ పనిచేయడం లేదు. మరో అకౌంట్‌కు డబ్బులు చెల్లించాలంటూ మేఘా కంపెనీకి మెయిల్ పంపించారు. అది నిజమని నమ్మి దాదాపు రూ.5 కోట్ల 47 లక్షలు రెండు విడతలుగా చెల్లించారు కంపెనీ ప్రతినిధులు. అయితే అదే కంపెనీ నుంచి డబ్బులు చెల్లించలేదని మరో మెయిల్ వచ్చింది. దీంతో మోసపోయామని గ్రహించిన మేఘా కంపెనీ తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోలో ఫిర్యాదు చేశారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఇప్పటి వరకు మనుషలను టార్గెట్ చేస్తూ మోసం చేస్తున్న సైబర్ నేరగాళ్ల కన్ను ఇప్పుడు కంపెనీలపై పడింది. పకడ్బందీగా ప్లాన్ చేసి ఈజీగా నమ్మిస్తూ డబ్బులు వసూలు చూసి మోసాలకు సైబర్ నేరగాళ్లు పాల్పడుతుంటారు. అలాగే కొత్త కొత్త దారులు వెతుక్కుంటూ నేరాలకు పాల్పడు తుంటారు. సైబర్ నేరగాళ్ల బారిన పడుతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతోంది. సైబర్ నేరగాళ్ల మోసంతో కష్టపడి సంపాదించిన డబ్బులు మొత్తాన్ని క్షణాల్లోనే పోగొట్టుకుంటున్నారు బాధితులు. ఈ కేటుగాళ్ల ఉచ్చులో ఇప్పటికే అనేక మంది చిక్కుకున్నారు. ఎంతగానో అప్రమత్తంగా ఉన్నప్పటికీ ఈజీగా సైబర్ నేరగాళ్ల ట్రాప్‌లో కొందరు పడిపోతుంటారు.

పోలీసులు సైబర్ నేరాల విషయంలో ఎన్ని మార్లు అవగాహన కల్పించినా పదే పదే మోసపోతూనే ఉన్నారు. తాజాగా వ్యక్తులనే కాదు ఏకంగా ఓ కంపెనీ కూడా సైబర్ నేరగాళ్ల గాలానికి చిక్కింది. దేశ వ్యాప్తంగా సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. అమాయక జనం నుంచి కార్పొరేట్ సంస్థలను కూడా బురిడి కొట్టిస్తూ సులువుగా డబ్బు సంపాదిం చేందుకు విచ్చలవిడిగా మోసాలకు తెగబడుతున్నారు. వాట్సాప్ , ఫేస్‌బుక్ , ఇన్‌స్టాగ్రామ్ అనే తేడా లేకుండా అన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫాం లలో ఫేక్ అకౌంట్లు క్రియేట్ చేసి నిలువునా దోచేస్తున్నారు. క్యూఆర్ కోడ్స్ , వెబ్ లింకు లతో అమాయకుల నుంచి అందినకాడికి దోచుకుంటు న్నారు. కొరియర్ల పేరిట డిజిటల్ అరెస్టులు అంటూ బ్యాంక్ ఖాతాల్లోని డబ్బునంతా ఖాళీ చేస్తున్నారు. స్టాక్ మార్కెట్లు , ట్రేడింగ్ లో పెట్టుబడి పెడితే రెండింతలు లాభం వస్తుందని నమ్మించి ముంచేస్తున్నారు.

# తమన్ కు బాలయ్య ఖరీదైన గిఫ్ట్




టాలీవుడ్ సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణ, సంగీత దర్శకుడు ఎస్ఎస్ తమన్ కాంబోకు మంచి క్రేజ్ ఉన్న సంగతి తెలిసిందే. వీరిద్దరి కాంబినేషన్ లో వచ్చిన 'డిక్టేటర్', 'అఖండ', 'వీరసింహారెడ్డి', 'భగవంత్ కేసరి', 'డాకు మహారాజ్' సినిమాలు బాక్సాఫీస్ ను షేక్ చేశాయి. బాలయ్య సినిమాకు తమన్ ఇచ్చే మ్యూజిక్ ఓ రేంజ్ లో ఉంటుంది. థియేటర్లలో సౌండ్ బాక్స్ లు బద్దలు అవ్వాల్సిందే. సినిమాతో పాటు వ్యక్తిగతంగా కూడా బాలకృష్ణ, తమన్ ల మధ్య మంచి రిలేషన్ ఉంది.ఇక తాజాగా తమన్ కు బాలకృష్ణ ఓ సర్‌ప్రైజ్ గిఫ్ట్ ఇచ్చారు. ఖరీదైన పోర్షే కారును బహుమతిగా ఇచ్చారు బాలయ్య. అలాగే కెరీర్ పరంగా మరెన్నో విజయాలు అందుకోవాలని యువ సంగీత దర్శకుడిని ఆశీర్వదించారు. తమన్ కు బాలకృష్ణ కారు బహుమతిగా ఇస్తున్న ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ విషయాన్ని తెలియజేస్తూ హైదరాబాద్ లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రిలో ఆంకాలజీ యూనిట్ ప్రారంభోత్సవంలో తమన్ గురించి బాలయ్య ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "తమన్ నాకు తమ్ముడితో సమానం. వరుసగా నాలుగు హిట్లు ఇచ్చిన తమ్ముడికి ప్రేమతో కారు గిఫ్ట్ గా ఇచ్చాను. భవిష్యత్తులోనూ మా ప్రయాణం ఇలాగే కొనసాగుతుంది" అని అన్నారు. ప్రస్తుతం బాలయ్య 'అఖండ 2' చిత్ర షూటింగ్ లో బిజీగా ఉన్నారు. ఈ సినిమాకు కూడా తమన్ నే బాణీలు అందిస్తున్నారు. అఖండ 2కి కూడా థియేటర్లలో సౌండ్ బాక్స్ లు బద్దలు అవుతాయని ఇప్పటికే ఓ సందర్భంలో తమన్ వెల్లడించిన సంగతి తెలిసిందే.

# 'విశ్వంభర' మూవీలో మరో మెగా హీరో?



మెగాస్టార్ చిరంజీవి హీరోగా యువ దర్శకుడు వశిష్ఠ డైరెక్షన్ లో తెరకెక్కుతోన్న తాజా చిత్రం విశ్వంభర. యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ సినిమా ఓ సోషియో ఫాంటసీ కథతో రూపుదిద్దుకుంటోంది. ఈ మెగా ప్రాజెక్టుకు సంబంధించిన ఒక కీలక అప్‌డేట్ ఇప్పుడు సినీ వర్గాల్లో హల్‌చల్ చేస్తోంది. ఇందులో మరో మెగా హీరో సాయి దుర్గా తేజ్ అతిథి పాత్రలో కనిపిస్తారని సినీ వర్గాలు పేర్కొన్నాయి. ఆయన పాత్ర తాలూకు షూట్ మూడు రోజులు ఉంటుందని... ఇవాళ తొలిరోజు సాయి షూటింగ్ లో పాల్గొన్నారని సమాచారం. ఇప్పటికే అల్లు అర్జున్ వంటి హీరోలు కూడా చిరు సినిమాల్లో మెరిసిన విషయం తెలిసిందే. ఇప్పుడు మెగా మేనల్లుడి వంతు వచ్చింది. ఇక సినిమా షూటింగ్ దాదాపు పూర్తయినట్లు తెలుస్తోంది. రెండు పాటలు, కొద్ది ప్యాచ్‌వర్క్ మినహాయిస్తే షూట్ మొత్తం పూర్తయినట్లేనని టాక్. కానీ, మూవీకి సీజీ వర్క్ చాలా ఎక్కువ. అది కూడా కీలకమైన బ్లాక్ లు ఉన్నాయట. దాంతో ఇంతకుముందు మేకర్స్ ప్రకటించినట్లు మే లో సినిమా విడుదల కాకపోవచ్చని సమాచారం.

## శ్రీ వేధాక్షర మూవీస్ నిర్మాత చింతపల్లి రామారావు చేతికి

# ధనుష్ ఇడ్లీ కడై తెలుగు థియేట్రికల్ హక్కులు..!!





**ప్రజావినికిడి, (సినిమా):**
హీరో ధనుష్ నటిస్తూ దర్శకత్వం వహిస్తోన్న చిత్రం 'ఇడ్లీ కడై' ఈ చిత్రంలో నిత్యా మీనన్ హీరోయిన్ గా నటిస్తోంది.ధనుష్ కు ఇది నటుడిగా యాభై రెండో ఫిలిమ్ అలాగే తను డైరెక్ట్ చేస్తోన్న నాలుగో సినిమా ఇదే అవ్వడం విశేషం.శ్రీ వేధాక్షర మూవీస్ అధినేత చింతపల్లి రామారావు ఈ చిత్ర తెలుగు థియేట్రికల్ హక్కులను దక్కించుకున్నారు.ఈ చిత్రాన్ని తెలుగులో ఈ ఏడాది వేసవిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా విడుదల చేస్తున్నారు. ఇటీవల నిర్మాత చింతపల్లి రామారావు విజయ్ సేతుపతి నటించిన విడుదల 2 చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేశారు.రాయన్ సినిమా తరువాత ధనుష్ నటిస్తూ డైరెక్ట్ చేస్తోన్న సినిమా 'ఇడ్లీ కడై' అందుచేత ఈ చిత్రంపై మంచి అంచనాలు ఉన్నాయి. ఇటీవల విడుదలైన ఈ చిత్ర ఫస్ట్ లుక్ కు మంచి స్పందన లభించింది. ఈ సినిమాలో రాజ్ కిరణ్,అరుణ్ విజయ్ షాలిని పాండే,కీలక పాత్రలలో నటిస్తున్నారు. జివి ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.ప్రసన్న జీకె ఎడిటర్ గా వర్క్ చేస్తున్న ఈ సినిమాకు కిరణ్ కౌశిక్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. వండర్ బార్ ఫిలిమ్స్, డాన్ పిక్చర్స్ బ్యానర్స్ పై ధనుష్, ఆకాష్ భాస్కరన్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు.
శ్రీ వేధాక్షర మూవీస్ అధినేత చింతపల్లి రామారావు మరిన్ని మంచి చిత్రాలు ఈ ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. వాటి వివరాలు త్వరలో మీడియాకు తెలియజేయనున్నారు

# ఆల్కహాల్ అలవాటుంది



టాలీవుడ్ ఆడియన్స్ కు సంయుక్తా మీనన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తెలుగుతో పాటూ తమిళ, మలయాళ సినిమాతో కూడా సౌత్ లో మంచి నటిగా గుర్తింపు తెచ్చుకున్న సంయుక్త భీమ్లా నాయక్ సినిమాతో అందరి దృష్టిని అలరించింది. సాగర్ కే చంద్ర దర్శకత్వంలో తెలుగు ఆడియన్స్ కు పరిచయమైన ఈ భామ ప్రేక్షకుల గుండెల్లో చోటు దక్కించుకుంది. విరూపాక్ష సినిమాలో తన నటనతో అందరినీ ఆకట్టుకోవడంతో పాటూ మంచి నటిగా కూడా పేరు తెచ్చుకుంది సంయుక్త. అమ్మడు ఓ వైపు సినిమాల్లో నటిస్తూనే మరోవైపు సోషల్ మీడియాలో తన ఫోటోలను, అప్డేట్స్ ను షేర్ చేస్తూ ఫ్యాన్స్ కు టచ్ లోనే ఉంటుంది. సంయుక్తకి సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగే ఉంది. తాజాగా సంయుక్త ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. సంయుక్త తన లైఫ్ స్టైల్ గురించి చెప్పే క్రమంలో కొన్ని సంచలన కామెంట్స్ చేసింది. తనకు ఆల్కహాల్ సేవించే అలవాటుందని, కానీ అదే పనిగా తాగనని, ఎప్పుడైనా స్ట్రెస్ ఎక్కువైనప్పుడు మాత్రమే కొంచెం తీసుకుంటానని ఎలాంటి మొహమాటాలు లేకుండా చెప్పింది. మామూలుగా హీరోయిన్లకు ఇలాంటి అలవాట్లున్నా ఎవరూ బయటకు చెప్పుకోవడానికి ఇష్టపడరు. కానీ సంయుక్త మాత్రం ఎలాంటి సంకోచం లేకుండా ముక్కు సూటిగా చెప్పేసింది. ఉన్నది ఉన్నట్టుగా చెప్పి తన ఫ్యాన్స్ ను ఆశ్చర్యపరిచిన సంయుక్త కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక సినిమాల విషయానికొస్తే భీమ్లా నాయక్ మూవీతో టాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన సంయుక్త మీనన్ ఆ తర్వాత కళ్యాణ్ రామ్ సరసన బింబిసారలో నటించింది. తర్వాత సాయి ధరమ్ తేజ్ సరసన విరూపాక్ష సినిమా చేసి హ్యాట్రిక్ హిట్లు అందుకుంది. తమిళంలో ధనుష్ సరసన చేసిన సార్ సినిమా బ్లాక్ బస్టర్ అవడంతో అమ్మడు సక్సెస్‌ఫుల్ హీరోయిన్ గా పేరు తెచ్చుకుంది. ప్రస్తుతం బింబిసార2, స్వయంభు, అఖండ2 సినిమాలతో బిజీగా ఉంది సంయుక్త మీనన్.




# రష్మికపై కన్నడిగుల కన్నెర్ర..

ప్రస్తుతం హీరోయిన్ రష్మిక మందన్న హవా కొనసాగుతోంది. ఆమె పట్టిందల్లా బంగారం అన్నట్టుగా.. ఉత్తర, దక్షిణాది ఇండస్ట్రీలలో వరుస హిట్స్ సాధిస్తున్నారు. ఇటీవల తెలుగులో పుష్ప-2తో బ్లాక్‌బస్టర్ అందుకున్న కన్నడ బ్యూటీ.. ఇప్పుడు హిందీలో ఛావాతో మరో సూపర్ హిట్ ను తన ఖాతాలో వేసుకున్నారు. అయితే, ఈ మూవీ ప్రమోషన్స్ లో భాగంగా ఆమె చేసిన వ్యాఖ్యలు వైరల్ గా మారాయి. దాంతో రష్మిక మరో వివాదంలో చిక్కుకుంది. 'ఛావా' ప్రమోషన్స్ లో భాగంగా తాను హైదరాబాద్ నుంచి వచ్చానని చెప్పుకొచ్చారామె. "నేను హైదరాబాద్ నుంచి వచ్చాను. ఇక్కడి ప్రేక్షకులు నాపై చూపిస్తోన్న ప్రేమాభిమానాలు చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉంది" అని అన్నారు. రష్మిక ఇలా అనడం ఇప్పుడు కర్ణాటకలో చర్చకు దారితీసింది. ఆమె వ్యాఖ్యలను తప్పుపడుతూ నటిపై కన్నడిగులు కన్నెర్ర చేస్తున్నారు. సొంతూరు విరాజ్‌పేట గురించి చెప్పకపోవడాన్ని కన్నడ వాసులు సోషల్ మీడియాలో తప్పుపడుతున్నారు. కర్ణాటకకు చెందిన రష్మిక ఎప్పుడు హైదరాబాదీ అయిందో చెప్పాలని నెట్టింట పోస్టులు పెడుతున్నారు. ఇప్పటికే కన్నడలో ఆమె సినిమాలు చేయకపోవడం పట్ల కూడా కన్నడిగులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఇక కర్ణాటక కొడగు జిల్లా విరాజ్‌పేటకు చెందిన రష్మిక.. హీరోయిన్ గా కన్నడ చిత్ర పరిశ్రమ నుంచి ఎంట్రీ ఇచ్చారు. తొలిసారి రక్షిత్ శెట్టితో కలిసి ఆమె 'కిరిక్ పార్టీ' అనే మూవీలో నటించారు. ఆ తర్వాత రష్మిక తెలుగులో 'ఛలో' సినిమాతో పరిచయమై.. వరుస చిత్రాలతో బాగా పాప్యులర్ అయ్యారు. అటు బాలీవుడ్ లో 'పుష్ప', 'యానిమల్' చిత్రాలతో మంచి క్రేజ్ సంపాదించుకున్నారు. ఇప్పుడు 'ఛావా'తో మరో హిట్ కొట్టి ఆ క్రేజ్ మరింత పెంచుకున్నారు.

# 100 కోట్ల మార్క్ వైపు 'తండేల్' పరుగులు!

అక్కినేని నాగచైతన్య, చందు మొండేటి కాంబినేషన్ లో వచ్చిన 'తండేల్' సినిమా హిట్ టాక్ తో దూసుకెళుతోంది. ఈ నెల 7న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబడుతోంది. విడుదలైన ఎనిమిది రోజుల్లోనే ఏకంగా రూ.95.20 కోట్లు కొల్లగొట్టింది. త్వరలోనే రూ.100 కోట్ల మార్కును అందుకోనుంది. టాలీవుడ్ బడా నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు ఈ చిత్రాన్ని నిర్మించారు. రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ స్వరాలు సమకూర్చారు. డీఎస్‌పీ సంగీతం సినిమాకు బాగా హెల్ప్ అయింది. పాటలతో పాటు బీజీఎంను కూడా అదరగొట్టారాయన. దాంతో సినిమా మరో స్థాయికి వెళ్లిందని చెప్పాలి. బుజ్జితల్లి, రాజుగా సాయి పల్లవి, చైతూ తమ పాత్రల్లో జీవించారు. దాంతో ఈ పాత్రలు ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయ్యాయి. ఇక పాకిస్థాన్ ఎపిసోడ్ సినిమాలో చాలా కీలకం. అయినా ఎమోషన్ అంతా రాజు, బుజ్జితల్లిల మధ్యే నడుస్తుంది. మూవీ ప్రారంభం నుంచి ఎండ్ కార్డ్ పడేవరకూ తమ ప్రేమతో నింపేశారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613